# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం | 10 జూన్, 2024 | పేజీలు : 04





ప్రశాంతంగా గ్రూప్–1 పరీక్ష

# ఆర్‌ఎస్‌ఎస్ నుంచి కేంద్రమంత్రిగా...

☞ అంచెలంచెలుగా ఎదిగిన బండి సంజయ్
☞ మూడు సార్లు ఎమ్మెల్యేగా ఓటమి
☞ కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటా : బండి సంజయ్





**ప్రజాపక్షం/కరీంనగర్ :** బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రి పదవి దక్కడం పట్ల తెలంగాణలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తగా ప్రస్థానం ప్రారంభించిన బండి సంజయ్ ఆ తర్వాత రాజకీయాల్లో బిజెపిలో అంచెలంచెలుగా ఎదిగారు. పార్టీకి వీర విధేయుడుగా ఉన్న సంజయ్ ప్రధాని మోదీ 3.0 కేబినెట్‌లో తొలిసారి కేంద్ర మంత్రి పదవి పొందారు. 2019 ఎన్నికల్లో కరీంనగర్ నుంచి గెలిచి సంచలనం సృష్టించారు. బిఆర్‌ఎస్ కంచుకోటగా భావించే ఈ స్థానంలో ఆ పార్టీ అభ్యర్థి వినోద్ కుమార్ విజయం సాధించారు. గతంలో ఎమ్మెల్యేగా పోటీ చేసిన బండి సంజయ్ ఓడిపోయారు. 2019లో తొలిసారి ఎంపిగా గెలిచిన సంజయ్ 2024 ఎన్నికల్లో మళ్లీ అదే స్థానం నుంచి గెలుపొందారు. అయితే 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి పోటీ చేసి కమలాకర్ చేతిలో ఓడిపోయారు. ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణలో బిజెపి తన సత్తాచాటింది. కేంద్ర కేబినెట్‌లో బండి సంజయ్‌కి చోటు దక్కడంతో కుటుంబ సభ్యులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కోసం బండి సంజయ్ ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ రోజు ఇంత ఉన్నత స్థాయికి రావడం మాకు చాలా గర్వకారణంగా ఉందని బండి సంజయ్ తల్లి శకుంతల పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో చాలా తక్కువగా గడిపేవారని తెలిపారు. ప్రజా సమస్యలపై ఎన్నోసార్లు జైలుకు వెళ్లారని గుర్తు చేసుకున్నారు. సామాన్య కార్యకర్తకు దక్కిన గౌరవంగా బిజెపి కార్యకర్తలు భావిస్తున్నారు. బిజెపిలో రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేసిన సమయంలో పట్టణాలకే పరిమితమైన బిజెపిని మారుమూల పల్లెల్లోకి విస్తరింపజేయడంలో బండి సంజయ్ చేసిన కృషిని ఈ సంధర్భంగా గుర్తు చేసుకుంటున్నారు. ప్రజాసంగ్రామ యాత్రతో 16 వందల కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి కష్టాల్లో ఉన్న ప్రజలకు అండగా నిలిచారని, కెసిఆర్ పాలన అంతానికి బండి సంజయ్ పాదయాత్రతోనే అడుగులు పడ్డాయని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయపడ్డారు. నిరసనలపై ఉక్కుపాదం మోపిన కెసిఆర్ సర్కారుపై ప్రధాన ప్రతిపక్షమైన కాంగ్రెస్ ఉద్యమాలు చేసేందుకు వెనుకాడిన సమయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా కార్యకర్తలందరిని ఏకోన్ముఖులను చేసి రైతుల, నిరుద్యోగుల, ఉద్యోగుల, మహిళ సమస్యలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బిసి అగ్రవర్ణ పేదలు ఎదుర్కొంటున్న కష్టాలపై అడుగడుగునా పోరాటాలు చేసి బిజెపిని ఇంటింటికీ పరిచయం చేసిన ఘనత బండి సంజయ్‌దేనన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్న జాతీయ పార్టీ ఎంపిగా కొనసాగుతూ ప్రజాసమస్యలపై పోరాడి రెండు సార్లు జైలుకు వెళ్లిన ఘనత బండి సంజయ్‌దే. కరీంనగర్‌లో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన బండి సంజయ్ సామాన్య బిజెపి కార్యకర్తగా ప్రస్థానాన్ని ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారు. రెండు సార్లు కార్పోరేటర్ గా గెలిచిన బండి సంజయ్ మూడుసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయారు. ఆయనకు వ్యతిరేకంగా ఓ వర్గం ఓట్లు వేస్తున్నప్పటికీ హిందూత్వ భావజాలాన్ని వీడ లేదు. తను నమ్మిన సిద్దాంతాన్ని పక్కనపెట్టలేదు. ఎన్ని ఇబ్బందులైనా అధిగమిస్తూ ముందుకు సాగి హిందూత్వ ఐకాన్‌గా మారారు. 2019లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో 89 వేలకు పైగా ఓట్ల మెజార్టీతో ఎంపిగా గెలిచారు. ఆ తర్వాత బిజెపి రాష్ట్ర పగ్గాలు చేపట్టిన బండి సంజయ్ రాష్ట్రమంతా సుడిగాలి పర్యటలు చేస్తూ ప్రజాసమస్యలపై ఉద్యమాలు చేస్తూ బిజెపిని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. అనూహ్యంగా రాష్ట్ర అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పించడంతో కార్యకర్తలు తీవ్ర నిరాశకు గురయ్యారు. ఫలితంగా అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి ఆశించిన తరువాయి 3లో

## పరీక్ష కేంద్రాల పరిశీలన

### రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో గోదావరిఖని లోని చైతన్య డిగ్రీ కళాశాల, పెద్దపల్లి పట్టణ కేంద్రం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల లోఏర్పాటు చేసిన గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షా కేంద్రాలను క్షేత్రస్థాయిలో అధికారులతో కలిసి పర్యవేక్షించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్ల గురించి, పరీక్ష అనంతరం ఎగ్జామ్స్ షీట్స్ స్ట్రాంగ్ రూమ్ తరలింపు గురించి పోలీస్ అధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు చేశారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉన్నందున 500 మీటర్ల లోపు ఎవరు కూడా గుమి కూడా వద్దని సూచించారు. సిపి గారు వెంట పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్, గోదావరిఖని ఏసిపి రమేష్ పెద్దపల్లి ఏసిపి జి కృష్ణ,మంచిరాల, ఏ ఆర్ ఏసీపీ సురేంద్ర, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పెద్దపెల్లి సిఐ కృష్ణ, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐ లు ఉన్నారు.



# ప్రశాంతంగా గ్రూప్–1 పరీక్ష

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** కరీంనగర్ జిల్లాలో ఆదివారం గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆద్వర్యంలో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. ఆదివారం కరీంనగర్ జిల్లా రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి, జ్యోతిష్మతి, తిమ్మాపూర్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలల్లో, కరీంనగర్‌లోని వాణినికేతన్ డిగ్రీ, పిజి కళాశాల, పారమిత స్కూల్‌లో జరిగిన గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షా కేంద్రాలను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ పరిశీలించారు. ఈ సంధర్భంగా పరీక్షకు సంబంధించిన వివరాలు, సౌకర్యాల కల్పనపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులంతా టిజిపిఎస్సీ రూపొందించిన నియమనిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. పరీక్ష పారదర్శకంగా జరిగేందుకు నిరంతరం పర్యవేక్షించేందుకు పరీక్ష కేంద్రాల్లో సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని చెప్పారు. కరీంనగర్ జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రిలిమ్స్ పరీక్ష ప్రశాంతంగా సజావుగా సాగిందని పేర్కొన్నారు. బయోమెట్రిక్, సెంటర్ల వారీగా కేటాయించిన సిబ్బంది హాజరు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సజావుగా పరీక్షలు జరిగేలా 36 పరీక్ష కేంద్రాలను



ఏర్పాటు చేశామని తెలిపారు. 36 మంది డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్లు, 36 మంది అబ్జర్వర్లు, ఏడుగురు రూట్ ఆఫీసర్లు, ఏడుగురు ఫ్లైయింగ్ స్క్వాడ్స్, 208 ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించినట్లు వెల్లడించారు. 18663 మంది గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలకు ధరఖాస్తు చేసుకున్నారని, వీరిలో 14577 మంది హాజరు కాగా 4086 మంది గైర్హాజరైనట్లుగా పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద తగిన పోలీసు భద్రతను కల్పించడంతో పాటు అధికారులు, పోలీసు సిబ్బందితో స్ట్రాంగ్‌రూం నుంచి



ఎగ్జామ్ సెంటర్‌లకు మెటీరియల్ తరలించామని తెలిపారు. పరీక్ష ప్రశాంతంగా సాగేలా సహకరించిన అధికారులు, సిబ్బంది, పోలీసు అధికారులకు అదనపు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# నకిలీ విత్తనాలతో నష్టపోకుండా చర్యలు

ప్రజాపక్షం/కాగజ్ నగర్ రూరల్ : వానాకాలం పంట సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో రైతులు వ్యవసాయానికి సిద్ధం అవుతున్నారు. వర్షాలు కురిస్తే విత్తనాలు కొనుగోలు చేసి పంటలు చేసేందుకు అన్నదాతలు ముందుకు సాగుతున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ విత్తనాల విక్రయంపై దృష్టి సారించింది. ఈ మేరకు విత్తన విక్రయాల్లో అక్రమాలు జరగకుండా, నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా వ్యవసాయ శాఖ, పోలీస్ శాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. రైతులను అప్రమత్తం చేస్తూ వారికి అవగాహన కల్పించే విధంగా గ్రామాల్లో వ్యవసాయ అధికారులు అవగాహన సదస్సులు ప్రారంభించారు.



**కాగజ్ నగర్ మండల పరిధిలో**

కాగజ్ నగర్ మండల పరిధిలో ఏడిఏ మనోహర్, మండల వ్యవసాయ అధికారి జి. రామకృష్ణ పర్యవేక్షణలో ఏఈఓలు యువరాణి, రోహిణి, శైలేష్, సృజన వారి వారి క్లస్టర్ పరిధిలోని సుమారు 34 గ్రామాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించి విత్తనాల కొనుగోలు విషయంలో రైతులను అప్రమత్తం చేయడమే ముఖ్య లక్ష్యంగా విత్తన విక్రయాల్లో అక్రమాలు జరగకుండా, నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా చర్యలు తీసుకుంటున్నారు. అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈసారి వానాకాలం రైతు పత్తి, వరి పంటల సాగు పైనే ప్రధానంగా దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో నకిలీ విత్తనాలతో రైతులు నష్టపోకుండా వెంటనే అవగాహన సదస్సులు నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులు జిల్లా, మండల వ్యవసాయ అధికారులకు సూచించారు. ఈ మేరకు గ్రామాల్లో ఏఈఓలు, ఏఈఓలు సదస్సులను నిర్వహించి అవగాహన కల్పిస్తున్నారు.

**ప్రతి కొనుగోలుపై విధిగా రసీదు పొందాలి : యువరాణి ఏఈఓ**

విత్తనాల కొనుగోలు విషయంలో రైతులను అప్రమత్తం చేయడమే ముఖ్య లక్ష్యంగా అధికారులు సదస్సులు నిర్వహిస్తున్నారు. రైతులను పట్టిపీడిస్తున్న నకిలీ విత్తనాలను అరికట్టేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే అధికారులు గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, గ్రామాలకు వచ్చి లూజ్ గా విక్రయించే వారిని నమ్మొద్దని, ప్రతీ కొనుగోలు ప్యాకెట్ పై అన్ని వివరాలు పరిశీలించడమే కాకుండా విధిగా రసీదులు పొందాలని, ఈ రసీదులను పంటకాలం పూర్తయ్యే వరకు భద్రపర్చుకోవాలని రైతులకు అధికారులు అవగాహన కల్పిస్తున్నారు. రైతుల గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపడుతున్నారు.

**నకిలీ విత్తనాల కట్టడికి చర్యలు : జి. రామకృష్ణ, ఏఓ కాగజ్ నగర్**



నకిలీ విత్తనాలతో రైతులు మోసపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహించి రైతులకు విత్తనాలు, ఎరువుల కొనుగోలుపై అవగాహన కల్పిస్తున్నామని. విత్తనాల దుకాణాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని కాగజ్ నగర్ ఏఓ జి. రామకృష్ణ తెలిపారు.

## నూతన ఫర్టిలైజర్ సీడ్స్ దుకాణాన్ని ప్రారంభించిన మాజీ ఎంపిపి

ప్రజాపక్షం/ముత్తారం : ముత్తారం మండలంలోని లక్కారం గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఫెర్టిలైజర్,ఫెర్టిసైడ్స్, సీడ్స్ షాపును ముఖ్య అతిథిగా మాజీ ఎంపీపీ అత్తె చంద్రమౌళి పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి అత్తె చంద్రమౌళి మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం లక్కారం గ్రామంలో మైదంబండ గ్రామానికి చెందిన ఎర్రం శేఖర్ అనే యువకుడు నూతన దుకాణాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలియజేస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలు మందులు అందించాలని రైతులు చల్లగా ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తూ వారికి పంటలకు సంబంధించి ఎరువులు గాని మందులు గాని అందుబాటులో ఉంచుతూ రైతుల శ్రేయస్సుకు కృషి చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాలకు చెందిన రైతులు, వివిధ పార్టీల నాయకులు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు నెలకు 25 వేల పెన్షన్ ఇవ్వాలి

ప్రజాపక్షం/రామగిరి ః ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన తెలంగాణ ఉద్యమకారులకు నెలకు 25వేల రూపాయ ల పెన్షన్ ఇవ్వాలని కమాన్ పూర్ మండల ఉద్యమకారుల సంఘం అధ్యక్షుడు మట్ట రాజయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం జరుగుతుందని మట్ట రాజయ్య పేర్కొన్నారు. ప్రతి ఉద్యమకారునికి 250 గజాల భూమితో పాటు గుర్తింపు కార్డులు 25 వేల పెన్షన్ వెంటనే మంజూరు చేయాలని రాజయ్య కోరారు. ఉద్యమ సమయంలో తెలంగాణ కోసం పోరాటం చేయడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జోక్యం చేసుకొని ఉద్యమకారులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే ఈ ఉద్యమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగస్వామి జిల్లా ఉపాధ్యక్షుల పంతగాని రవి చొప్పరి తిరుపతి గుర్రం శంకర్ మట్ట రాధా తదితరులు పాల్గొన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పార్టీ నుండి బహిష్కరణ



ప్రజాపక్షం/రామగిరి : కాంగ్రెస్ పార్టీ లో క్రమ శిక్షణ ఉల్లాంగించిన రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యకుడు దాసరి శివకుమార్ ను పార్టీ నుంచి భాస్కరించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి,పెద్దపల్లి పార్లమెంట్ ఇంచార్జి తిప్పరావు సంపత్, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు జెమిని గౌడ్, మంథని నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు బర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ మేరకు వారు ఆదివారం విలేకర్ల కు ఒక ప్రకటన లో ఈ విషయాన్ని వెల్లడించారు. మండల యూత్ అధ్యక్షునిగా కొనసాగిన శివ కాంగ్రెస్ పార్టీ నియమ నిబంధన లకు వ్యతిరేకంగా వ్యవరించడం వల్ల అధిష్టానం అతన్ని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.అధికార పార్టీ నీ అడ్డు పెట్టుకొని గత 5 నెలలుగా వ్యక్తిగత కక్షలతో గ్రామం లో అరాచకం చేస్తూ పార్టీ లోని పెద్ద సారూ కు తప్పుడు సమాచారం ఇస్తూ స్వంత పార్టీ లోని నాయకులను అయోమయానికి గురిచేయడం తద్వారా బ్లాక్ మెయిల్ రాజకీయాలకు పాల్పడం శివ కుమార్ కు వెన్నతో పెట్టిన విద్య. ఇతని ఆగడాలు భరించలేక పోతున్నామని సరూ కు మొరపెట్టుకున్నారు. ప్రస్తుతం వివా హిత ను మోసం చేసిన కేస్ లో పోలీస్ లు శివ కుమార్ కోసం వెతుకుతుండగాపోలీస్ ల కళ్ళు కప్పి తప్పించు కొని తిరుగుతున్నట్లు తెలిసింది.

## నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి
షేక్ జాఫర్



ప్రజాపక్షం / కెరిమేరి : నీట్ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ జాఫర్ డిమాండ్ చేశారు. ఆదివారం కెరిమేరి మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జూన్ 04న ఎలాంటి హడావుడి లేకుండా దేశంలో సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెల్లడవుతున్న సమయంలో నీట్ పరీక్ష ఫలితాలు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ) ప్రకటించడం పలు ఆరోపణలకు దారిస్తుందని అన్నారు. ముందుగా జూన్ 14న ఫలితాలు ప్రకటిస్తామని చెప్పిన ఏజెన్సీ ఎలాంటి సమాచారం లేకుండా ముందుగానే ఫలితాలు వెల్లడించడం పై దేశ వ్యాప్తంగా అనేక ఫిర్యాదులు వస్తున్నాయి అని తెలిపారు. ప్రధానంగా ఎన్‌టిఏ ను తీసుకుని వచ్చిన నుండి దాని పారదర్శకత పై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని, నీట్ ఫలితాలపై తక్షణమే పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారణ జరిపించి ఎన్‌టిఏని రద్దు చేయాలని, ఇప్పటి వరకు దాని స్కామ్‌లన్నింటిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మణ్, తిరుపతి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## చదరంగంతో బాలల మేదస్సు వృద్ధి

ప్రజాపక్షం / ఆసిఫాబాద్ ప్రతినిధి : విద్యార్థి దశలో చదరంగం ఆడితే మెదడు ఎంతో చురుకుదనంగా పనిచేస్తుందని జిల్లా అధ్యక్షులు ఎస్. సంపత్ కుమార్ అన్నారు. ఆదివారం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టిబిజికెఎస్ కార్యాలయంలో చెస్ జిల్లా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు చెస్ సద్వినియోగం చేసుకోవాలని చెస్ మెదడుకు మేత అని, చదరంగం ప్రపంచ ఆటలలో ప్రఖ్యాతి వహించందని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది చెస్ ఆడుతున్నారని, చెస్ ఆటతో మేద శక్తి, విజ్ఞాన పరిజ్ఞానం, వ్యూహాత్మకత, కళానైపుణ్యం కలిసి ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కేసరి ఆంజనేయులు గౌడ్, చెస్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు బోగే ఉపేందర్, ప్రధాన కార్యదర్శి కల్పన, ఆర్గనైజింగ్ కార్యదర్శి సమ్మయ్య, ఎం. తిరుపతి, శృతిక, కోశాధికారి శ్రీనివాస్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా గ్రూప్–1 పరీక్ష

ప్రజాపక్షం/మందమర్రి :మందమర్రి పట్టణంలో గ్రూప్ 1 పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. మందమర్రి మండల పరిధిలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయగా 1608 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాల వద్ద మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి పరీక్షా కేంద్రాలకు అనుమతించడంతో ఎక్కువ శాతం మంది హాజరయ్యారు.

## కల్తీ విత్తనాలు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలి



ప్రజాపక్షం/ ఇచ్చోడ : మండల కేంద్రమైన ఇచ్చోడలో కొందరు సీడ్స్, ఫర్టిలైజర్ రైతులకు నకిలీ బీజీ 3 పత్తి విత్తనాలు అంటగడుతున్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఆరోపించారు. ఆదివారం ఇచ్చోడలో ఆయన మాట్లాడారు. సీడ్స్ దుకాణా లను వ్యవసాయ అధికారులు నామమాత్రంగా తనిఖీలు చేస్తున్నారని పేర్కొన్నారు. బీటీ 3 విత్తనాలను కొనగోలు చేసిన రైతులు వాటిని సాగు చేసి, ఆర్థికంగా తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితులు ఉన్నాయ ని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతులకు భరోసా ఉండే విధంగా నాణ్యమైన పత్తి విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విత్తన రాయితీ చట్టాన్ని అమలు చేసే విధంగా కృషి చేయా లనీ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు రమేష్, కర్తర్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చింది రామోజీరావే



ప్రజాపక్షం/కాగజ్ నగర్ : మీడియా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చిన ఘనత రామోజీరావుకే దక్కుతుందని కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి. సురేందర్ రావు, వి. తిరుమలచారి అన్నారు. ఆదివారం కాగజ్ నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రామోజీరావు మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిఖార్సయిన జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం రామోజీరావు అని అన్నారు. జర్నలిజం కళాశాల ద్వారా దేశానికి ఎంతోమంది ప్రతిభావంతులైన జర్నలిస్టులను రామోజీరావు అందించారని కొనియాడారు. ఆయన మృతి మీడియా రంగానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి షఫీ ఉల్లా, సభ్యులు జంబుల మధూకర్, గంధం శ్రీనివాస్, అంగల తిరుపతి, పుల్లూరి సతీష్, బోగె అనిల్, ఈర్ల సతీష్ కుమార్, రాజు, మహేష్, ఇసాక్, వార్ల మహేష్, సీనియర్ పాత్రికేయుడు వి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్యశిబిరానికి మంచి స్పందన



ప్రజాపక్షం/మంథని: మంథని పట్టణంలోని పటేల్ ఐ కేర్ సహకారంతో సహయ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి మంచిస్పందన లభించింది. పట్టణంలో ఐకేర్ సెంటర్లో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరంనిర్వహించారు. ఈ శిబిరంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన శస్త్ర చికిత్సలు, బీపీ షుగర్ టెస్టులు నిర్వహించారు. కంటి శస్త్ర చికిత్సలు అవసరమున్నవారికి హైదరాబాద్ పుష్పగిరి హస్పటల్లో కంటి ఆపరేషన్ చేయించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో సహయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మేడగోని వెంకటేష్, కార్యదర్శి బుద్దార్థి సతీష్ కుమార్, కోషాధికారి కొమురోజు సురేష్, సభ్యులు కుదుదుల రంజిత్, నార్ల బాస్కర్తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఇలవేల్పు స్వామివారికి పల్లకి సేవ



ప్రజాపక్షం/చిగురుమామిడి : ఎంతో చారిత్రాత్మకమైన సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని తమ ఇలవేల్పు శ్రీ వెంకటేశ్వర స్వామికి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హుజూరాబాద్‌కు చెందిన తిరునగిరి తిరు మలేష్ సునీత దంపతులు వారి కుటుంబ సభ్యులతో పాటు బంధుమిత్రులతో కలిసి శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రతిమలను పూలమాలలతో అందంగా అలంకరించి అర్చకులు శేషం నరసింహాచార్యులు, శేషం నవీన్ చార్యులు స్వామివారికి తలియరాదన, పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లకి సేవను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పవన్ ,నక్షత్ర, పరాకుశం శ్రీనివాస స్వామి, ప్రదీప్, పరాకుశం చక్రపతి, చైతన్య, రేపల్లె జగదీష్ తదితరులున్నారు.

## మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు

ప్రజాపక్షం/చిగురుమామిడి : మంత్రి పొన్నం ప్రభాకర్‌పై లేనిపోని నిరాధార ఆరోపణలు చేస్తూ బిఆర్ఎస్‌లో కెసిఆర్ దగ్గర హైలెట్ రాజా అని పేరు తెచ్చుకోవడానికై పాడి కౌశిక్ రెడ్డి తాపత్రయ పడుతున్నాడని చిగురుమామిడి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కంది తిరుపతిరెడ్డి పేర్కొన్నారు. మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. కౌశిక్ నోరు అదుపులో పెట్టుకో.. లేకుంటే సహించేది లేదన్నారు. బడుగు బలహీన వర్గానికి చెందిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకనే ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారన్నారు. సామాన్య రైతు కుటుంబంలో పుట్టి విద్యార్థి నాయకునిగా తన రాజకీయ జీవితం ప్రారంభించి అంచెలంచెలుగా ఎదిగారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లేని దందా అంటూ లేదన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు చేయని దందాలు లేవన్నారు. ఇసుక, మైనింగ్, భూ కబ్జాలు, లిక్కర్, పేపర్ స్కామ్ ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతి ఒక్కదానికి ఆ పార్టీలో బాధ్యులున్నారన్నారు. తెలంగాణ ద్రోహిగా ప్రజలు, విద్యార్థులపై రాళ్లు రువ్విన గుండా పాడి కౌశిక్ రెడ్డి అన్నారు.

## ఆర్ఎస్ఎస్ నుంచి కేంద్ర మంత్రిగా...

(మొదటిపేజీ తరువాయి)

స్థాయిలో సీట్లను సాధించలేకపోయిందని సొంత పార్టీలోనే బాహాటంగా చెప్పుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ స్పందిస్తూ తనకు లభించిన మంత్రి పదవి కార్యకర్తల కృషి ఫలితమేనని, వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకం ఉంచి రెండోసారి భారీ మెజార్టీతో గెలిపించిన పార్లమెంటు నియోజకవర్గ ప్రజలతోనే కేంద్ర మంత్రిగా పనిచేసే అవకాశం లభించిందన్నారు. ఎప్పటికీ కరీంనగర్ ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. మంత్రిగా అవకాశాన్ని రాష్ట్ర ప్రగతికోసం, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధి కోసం వినియోగిస్తానన్నారు. వ్యక్తిగత విమర్శలను పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి పనిచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# నీట్ లీకేజీపై విచారణ జరపాలి

### ఎఐఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్



ప్రజాపక్షం / హుజురాబాద్ : దేశ వ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని, మే 5న పరీక్షను నిర్వహించడం జరిగింది. దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాలల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం, ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాని స్తుందని, కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలని రాము యాదవ్ డిమాండ్ చేశారు.

## పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే భౌతిక దాడులే

### పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్

ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి : ఓట్లకోసం కుటుంబంతో ఆత్మహత్య చేసుకుంటానన్న పాడి కౌశిక్‌రెడ్డి మంత్రి పొన్నంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే సహించేది లేదని పిసిసి రాష్ట్ర కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం తన కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. మంత్రి పొన్నంపై పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తెలంగాణ ఉద్యమకారులపై రాళ్లతో దాడి చేసిన పాడి కౌశిక్ రెడ్డి దుర్మార్గమైన తెలంగాణ ద్రోహి అన్నారు. తెలంగాణ కోసం ఢిల్లీలో పోరాడి పార్లమెంటులో బిల్లు పెట్టి తెలంగాణ సాధించిన వీరుడు పొన్నం ప్రభాకర్ అన్నారు. ఎక్కడో ఎన్టీపిసి కేంద్ర ప్రభుత్వం చేసిన బూడిద టెండర్‌కు, దాన్ని తరలిస్తున్న లారీలకు పొన్నం ప్రభాకర్‌కు సంబంధమేమిటని ప్రశ్నించారు. పాడి కౌశిక్ రెడ్డి వాడే బాష గత కొన్ని రోజుల కింద బిజెపి నాయకుడు చేసిన ఆరోపణలేనని, ఇద్దరూ బ్లాక్ మెయిలర్స్ అనడానికి ఇదే నిదర్శనమన్నారు. టిఆర్ఎస్ పాలనలో అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, దమ్ముంటే గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలపై చర్చకు సిద్ధమా? ప్రభుత్వ పాలనలో దళితులపై దాడి, ల్యాండ్, సాండ్, మైనింగ్ మాఫియా మీద విచారణకు సిద్ధమా? అని డిమాండ్ చేశారు. మరోసారి మంత్రి పొన్నంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే భౌతిక దాడులకు వెనుకాడబోమని తీవ్రంగా హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకులు వసీం, ఇమ్రాన్, హరీష్, అరుణ్ తదితరులున్నారు.

## జూలపల్లి రోడ్డుకు స్టేట్ హైవేగా గుర్తింపు ఇవ్వాలి

### సామాజిక కార్యకర్త మారం తిరుపతి



ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి : పెద్దపల్లి జిల్లా జూలపల్లి డబుల్ రోడ్డును రాష్ట్ర ప్రభుత్వం స్టేట్ హైవేగా గుర్తింపు ఇవ్వాలని సామాజిక కార్యకర్త మారం తిరుపతి కోరారు. ఈ మేరకు ఆదివారం జూలపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల16న జూలపల్లి మండల కేంద్రంలో స్థానిక ప్రజలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి జూలపల్లి స్టేట్ హైవే సాధన కమిటిని ఏర్పాటు చేసి గ్రామ గ్రామాన సంతకాల సేకరణ చేపట్టి ముఖ్యమంత్రికి లేఖ రాసే ప్రక్రియకు శ్రీకారం చుట్టినట్లు ఆయన తెలిపారు. గతంలో మండల ప్రజల బాగస్వామ్యంతో పాదయాత్ర, అమరణ నిరాహార దీక్ష చేపట్టి మండలానికి డబుల్ రోడ్డు సాధించుకోవడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. మండల అభివృద్ధి కోసం మరో ఉద్యమానికి పునాది వేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు, పట్టిష్టమైన కార్యాచరణతో ముందుకు వెళ్తామని ఆయన స్పష్టం చేశారు. మండలానికి స్టేట్ హైవేగా గుర్తింపు వస్తే అబివృద్ధికి పూలబాట వేసుకున్నట్లేనని ఆయన అన్నారు. స్టేట్ హైవే సాధన కోసం ప్రతి ఒక్కరు రాజకీయాలకు అతీతంగా స్వచ్ఛందంగా ఉద్యమంలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మల్లెత్తుల నర్సయ్య, పుట్ట శ్రీకాంత్, ఆవుల ఐలయ్య, మల్లెత్తుల మల్లేశం, ప్రశాంత్, కటకం శ్రీకాంత్, వెంకటేశంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలి




ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ : ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ రాక తొలి , మలిదశ ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారులు అందరికీ ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం తగిన న్యాయం చేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ 250 గజాల ఇంటి స్థలాన్ని అందరికీ వర్తింపచేయాలని, కేవలం ఎఫ్ఐఆర్ ఉన్న వాళ్ళకి కాకుండా ఉద్యమాన్ని ఉవ్వెత్తిన లేపి నష్టపోయిన ఉద్యమకారులను కూడా గుర్తించి అందరికీ న్యాయం చేయాలని, ప్రభుత్వాన్ని కోరారు. శాసనసభ , పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఉద్యమకారులంతా అండగా నిలబడి గెలిపించారని, ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం ఒక కమిటీ వేసి ప్రభుత్వం నుండి గుర్తింపు కార్డులు ఇవ్వాలని, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ,సీఎం రేవంత్ రెడ్డి మీదనే ఉద్యమకారులు అందరూ ఆశలు పెట్టుకున్నారని వెంటనే ప్రభుత్వం ఉద్యమకారుల గురించి ఆలోచించి వారికి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం , పెద్దపల్లి పార్లమెంటరీ కన్వీనర్ బత్తుల శంకర్ , జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బేడి చంద్రకళ , పెద్దపల్లి జిల్లా వైస్ ప్రెసిడెంట్ జున్నుగారి సుధాకర్ , పెద్దపల్లి జిల్లా మహిళా వైస్ ప్రెసిడెంట్ లలిత ఠాగూర్ , పెద్దపల్లి మండల అధ్యక్షుడు కల్వల తిరుపతి , ఓదెల మండలం చింతకుంట వెంకటరెడ్డి ,శారద ,ఎలిగేడు సోనాలి లలిత , బుర్ర గీత , చంటి నరసమ్మ , రామ ఎల్లమ్మ , రాజ మల్లమ్మ , పెరిక రాజమల్లు , లక్ష్మి , వైస్ ప్రెసిడెంట్ శేషగిరిరావు , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## బోనాల కార్యక్రమంలో పాల్గొన్న నల్ల మనోహర్ రెడ్డి



ప్రజాపక్షం /సుల్తానాబాద్ : జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ రజక కులస్తుల ఆరాధ్య దైవం శ్రీ మడేలేశ్వర స్వామి పట్నాల్లో బాగంగా ఆదివారం పోచమ్మ బోనాలకు నిర్వాహకుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి హాజరై బోనం ఎత్తుకొని ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, నల్ల ఫౌండేషన్ సభ్యులు, యువకులు, పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

ప్రజాపక్షం/చందుర్తి : మండలంలోని మూడ పెల్లి గ్రామంలో ఆదివారం మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘ సభ్యులు ఇంటికొక బోనాన్ని వండి బైండ్ల పూజారుల ఆటపాటల మధ్య గ్రామంలోని ప్రధాన కూడళ్ల వెంట ఊరేగింపుగా ఆలయానికి చేరుకుని ముత్యాల పోచమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఈ విధంగా బోనాల సమర్పించడం వల్ల వర్షాలు సమృద్ధిగా కురిసి వ్యవసాయం సజావుగా సాగుతుందని, అమ్మవారి దయతో పిల్లాపాపలు ఆరోగ్యంగా ఉంటారని తమ నమ్మకం అన్నారు.

## విద్యార్థుల బంగారు భవితకు పునాది



ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట : అమ్మఒడి లాంటి ప్రభుత్వ బడులలోనే విద్యార్థులకు నాణ్యమైన,గుణాత్మక విద్య అందుతుందని ఎల్లారెడ్డిపేట మండలం జిల్లా పరిషత్ పాఠశాల అధ్యాపకులు స్కూల్ అధ్యాపక బృందం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదివారం ప్రతి ఇంటా ప్రభుత్వ పాఠశాలపై సోక ర్యాలపై ,ఎలాంటి డబ్బులు ఖర్చులేకుండా ఇంగ్లీష్ మీడియం పద్ధతులపై అవగాహన కల్పించారు.నాణ్యమైన భోజనం,ఉచితవిద్య అందిస్తూనే పిల్లలపై పత్యేక శ్రద్ధ వహిస్తున్నామని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతికి సంతాపం



ప్రజాపక్షం / గొల్లపల్లి : రామోజీరావు పత్రికా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని, రామోజీరావు మృతి పట్ల గొల్లపల్లి ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సంతాపం వ్యక్తం చేశారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరుకూరి రామోజీరావు మృతి తెలుగు ప్రజలకు తీరని లోటు అన్నారు. పత్రికా రంగంలో కొత్త అధ్యాయాన్ని సృష్టించారని కొనియాడారు. వ్యాపారవేత్తగా, మీడియా వ్యవస్థాపకుడిగా, చలన చిత్ర నిర్మాతగా ఆయన సేవలు అనిర్వాచనీయమన్నారు. పత్రికా రంగానికి, సమాజానికి ఆయన లేని లోటు తీరనిదన్నారు. తెలుగు జాతి దిశా దశను మార్చిన దార్శనీకుడు రామోజీరావు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొల్లె రాజన్న, గట్టు శ్రీధర్, చౌటపల్లి తిరుపతి, మహంకాలి చంద్రశేఖర్, ఖాజామియా, జంగిలి సత్యం, మహేష్, వేణు, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

ప్రజాపక్షం/మంథని: మంథని మండలం సూరయ్యపల్లి గ్రామానికి చెందిన మాదాడి రాఘవరెడ్డి తల్లి ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఐలి ప్రసాద్, మాజీ సర్పంచ్ కరుణ కృష్ణ, నాయకులు ఆర్ల నాగరాజు, ఆరెల్లి కిరణ్, జంజర్ల గట్టయ్య, ఎరుకల సురేష్, చెరుకుతోట రమేష్, ఆర్ల జ్ఞానితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ శ్రేణుల నిరసన



**ప్రజాపక్షం/హుజురాబాద్ :** రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం దిష్టిబొమ్మను ధహనం చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొల్లురి కిరణ్ కుమార్, సొల్లు బాబు, కొలిపాక శంకర్, సందమల్ల బాబు, నేరేళ్ల మహేందర్ గౌడ్, పానుగంటి కిరణ్ రెడ్డి, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జీ మిడిదొడ్డి రాజు, ప్రతాప నాగరాజు, బండారి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు లంకదాసరి లావణ్య, యేముల పుష్పలత, జుపాక మల్లీశ్వరీ, ఆలేటి సుశీల, నాయకులు కుర్ర శ్రీనివాస్, మిడిదొడ్డి అమర్, ఎర్ర కుమార్, యండి. చాంద్ పాషా, సమ్మెట సంపత్, పుల్ల రాధ ఉడుత ప్రణయ మోరె తిరుపతి, కడారి తిరుమల, చల్లూరి విష్ణువర్ధన్, లక్ష్మి, జూపాక సదానందం, కుర్ర శ్రీనివాస్ గౌడ్, గడ్డం రాఘవేంద్ర కుమార్, ఎండి. రియాజ్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**ప్రజాపక్షం/వీణవంక :** వీణవంక మండలం లక్ష్మక్కపల్లి గ్రామానికి చెందిన దాసారపు శ్యామ్ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న అతిధి డెవలపర్స్ అధినేత కొమ్మిడి రాకేష్ రెడ్డి తన అనుచరులను పంపించి మృతుడి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబ సభ్యులకు తన వంతు సహాయంగా 50 కెజిల బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో రాకేష్‌రెడ్డి యువ సైన్యం వ్యవస్థాపకుడు సతీష్ కుమార్, మాజీ సర్పంచ్ సుజాత లక్ష్మణ్, మద్దుల ప్రశాంత్, శ్రావణ్, ప్రభుదాస్, శ్రీనివాస్, రవి, రాజిరెడ్డి, పరశురాం రెడ్డి, రామ్ చందర్, రాకేష్, వెంకటేష్,తదితరులున్నారు.

## ఘనంగా ఎస్‌టియు 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**ప్రజాపక్షం/ ఇచ్చోడ :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఎస్‌టీయూ 78వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మూగ శ్రీనివాస్ మాట్లా డుతూ స్వేచ్ఛా,స్వాతంత్రాలే లక్ష్యంగా విద్యారంగ పరిరక్షణే ధ్యేయంగా ఉపాధ్యాయ హక్కుల సాధన కోసం 1946 జూన్ 9న ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రోపాధ్యాయ సంఘం శాస్త్రీ యమైన ప్రతిపాదనలతో ప్రభుత్వానికి అవసరమైన సూచనలు, చేస్తూ, విద్యారంగ, సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. బదిలీలు, పదోన్నతులను పారదర్శకంగా, సకాలంలో ప్రభుత్వం పూర్తి చేయా లనీ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం నాయకులు జెబ్జంకి రవీంద్ర, శీతల్ చౌహాన్, దిలేశ్ చౌహాన్, జాధవ్ రవి కుమార్, బానోత్ ఆత్మరాం, మల్లేశ్, షేక్ మునీర్, ఆయా మండలాల బాధ్యు లు చంద్ర శేఖర్, అశోక్, సురేశ్, తదితరులు పాల్గొ న్నారు.

## పొన్నంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే గోరీ కడతాం




**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే పాడి కౌశిక్ రెడ్డికి గోరి కడతామని జిల్లా కాంగ్రెస్ బిసి సెల్ చైర్మన్ పులి ఆంజనేయులు హెచ్చరించారు. ఆదివారం డిసిసి భవన్‌లో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. గత బిఆర్‌ఎస్ పాలనలో ఇసుక మాఫియా, అనేక అవినీతి అక్రమాలపై నిలదీసిన వారిపై అక్రమ కేసులు, వేదింపులు పాల్పడింది నిజం కాదా? అని ప్రశ్నించారు. మాజీ మంత్రి కెటిఆర్ ఇలాకా సిరిసిల్ల జిల్లాలో ఇసుక ట్రక్కులతో ఒక్కో లారీలో 20 నుంచి 30 టన్నులు హైదరాబాద్‌కు తీసుకెళ్తున్నప్పుడు నేరెళ్ల గ్రామంలో పెద్ద ఎత్తున యువత ఎదురు తిరిగి నిలదీస్తే వారిపై లారీలను ఎక్కించి చంపేసిన సంఘటనను పక్కనపెట్టి వారిపై సాక్షాత్తు టిఆర్‌ఎస్ నాయకులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తే కళ్లు కుళ్లిపోయాయా? అని ప్రశ్నించారు. హుజురాబాద్ నియోజకవర్గంలో వివిధ పార్టీలు మార్చి దొంగబుద్దితో బిఆర్‌ఎస్‌లోకి చేరి ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయి కాళ్లు పట్టుకుని ఎమ్మెల్సీ పొందాడని, ఎదురుతిరిగిన సర్పంచులు, ప్రజా ప్రతినిధులను థర్డ్ డిగ్రీ పెట్టి పోలీసులతో వేధించిన మాట నిజం కాదా? దొంగే దొంగ అని భుజాలు తుడుముకున్నట్లు గత బిఆర్‌ఎస్ పాలనలో జరిగిన ఇసుక మాఫియా అవినీతిపై పాడి కౌశిక్‌రెడ్డి నిద్రపోనియ్యకుండా ప్రజాపాలనలో ముందుకెళ్తున్న మంత్రి పొన్నంపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నాడని మండిపడ్డారు. ఎవరో బూడిద బండి తీసుకుని వెళ్తుంటే దాన్ని దొంగతనంలా చిత్రీకరించి మంత్రిపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదన్నారు. దమ్ముంటే గత ప్రభుత్వం జరిగిన ఇసుక దందాపై విచారణకు సిద్దమా? అని సవాల్ విసిరారు. కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి రామిడి రాజిరెడ్డి, కరీంనగర్ ఎస్సీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ లింగంపల్లి బాబు, జిల్లా కిసాన్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నూనె గోపాల్ రెడ్డి, జిల్లా బిసి సెల్ అధికార ప్రతినిధి వరహాలు చారి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివకుమార్, అంజన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించం

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇటీవల పొన్నం ప్రభాకర్‌పై చేసిన వ్యాఖ్యలకు కాంగ్రెస్ నేత టిపిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి మేనేని రోహిత్‌రావు తీవ్రంగా ఖండించారు. ఈ నేపథ్యంలో మేనేని రోహిత్‌రావు మాట్లాడుతూ హుజురాబాద్ ప్రజలు పాడి కౌశిక్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించింది లారీలు ఆపడానికా? అని వ్యంగ్యంగా ప్రశ్నిస్తూ సోకుంటే మంత్రితో చెప్పి ఆర్టీఏ ఇన్స్‌పెక్టర్‌గా ఒక ఉద్యోగం ఇప్పిస్తానని తెలిపారు. అసలు ఓవర్ లోడ్‌లో ఎంత బరువు ఉంటుందో ఆయనకే సరిగా తెలియదన్నారు. రోడ్డు మీద ఏ సమస్య ఉన్నా రవాణా శాఖ మంత్రికి సంబంధం ఉన్నట్లా? అని ఎద్దేవా చేశారు. ఒక లారీలో ఓవర్‌లోడ్డుతో వెళుతుందనే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కానీ మంత్రిపై నిందలు, అసత్య ఆరోపణలు చేయడమేమిటని ప్రశ్నించారు. మంత్రికి మూమూళ్లు ఇస్తున్నారన్న ఆరోపణలకు సంబంధించి ఆధారాలుంటే నిరూపించాలన్నారు. ఇప్పటికే బిఆర్‌ఎస్ పార్టీ సంగతి అయిపోయిందని, కొద్ది రోజుల్లో వారి పని కూడా అయిపోతుందన్నారు. మరి కొద్ది రోజుల్లోనే వేరే పార్టీకి జంప్ జిలానీ అవుతాడన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో, వారి స్వగ్రామం వీణవంకలో ఎవరిని అడిగినా పాడి కౌశిక్ రెడ్డి అవినీతి అక్రమ రాజకీయాలపై స్పష్టంగా చెబుతారన్నారు. కౌశిక్‌రెడ్డి ఎమ్మెల్సీ అయిన తర్వాత తన పిఏ సాగర్‌రెడ్డి హైదరాబాద్‌లో ఓయో రూములు ఎలా నడుపుతున్నాడో లెక్కలు తీసి వివరించమంటారా? అని హెచ్చరించారు. మానేరు వాగులో ఇసుక అక్రమ రవాణా చేసిన లెక్కలు ఇంకా గుర్తున్నాయని తెలిపారు. హుజురాబాద్ ప్రజలను ప్రాణభయంతో మభ్యపెట్టి గెలిచిన ఈ సూసైడ్ స్టార్ కౌశిక్‌రెడ్డి నిజమైన ఆధారాలుంటే మాట్లాడాలి కానీ నిరాధారమైన వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు.

## కౌశిక్‌రెడ్డి అసత్యపు ఆరోపణలు మానుకో

### డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్‌నేత



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** మంత్రి పొన్నం ప్రభాకర్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని.. కౌశిక్ రెడ్డి ఖబడ్దార్ అంటూ డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్ కుమార్ నేత హెచ్చరించారు. ఆయన ఆదివారం రేకొండ గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ సింగరేణికి సంబంధించి బొగ్గు నుంచి వచ్చిన బూడిద పరిమితికి మించి లారీలలో ఓవర్‌లోడ్‌తో పోతుందని, దానికి కారణంగా మంత్రి పొన్నం ప్రభాకరమే అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కనీసం వ్యవస్థ మీద అవగాహన లేకుండా మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. అసలు సింగరేణి బొగ్గు నుంచి ఉత్పత్తి అయ్యే బూడిదకు టెండర్ కేంద్ర ప్రభుత్వం వేస్తుందని, జాతీయ రహదారులకు బూడిదను ఉచితంగా పంపిణీ చేయాల్సి ఉంటుందని, ఆ విషయం తెలియకుండానే మంత్రిపై ఆరోపణలు చేయడం తగదన్నారు. కేంద్రానికి సంబంధించిన సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సంబంధం లేని అంశాన్ని తనపై కావాలని కక్షపూరితంగా కౌశిక్ రెడ్డి అసత్యాలు మాట్లాడుతున్నాడని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా వ్యవస్థపైన అవగాహన పెంచుకుని మాట్లాడాలని హితవు పలికారు. లేని పక్షంలో కాంగ్రెస్ లీగల్ సెల్ వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. మాజీ ఉపసర్పంచ్ మోర ప్రవీణ్ కుమార్, బిసి సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గొడిశాల సుభాస్, బూత్ కన్వీనర్లు దొడ్ల రమణారెడ్డి, పరుపాటి జయపాల్‌రెడ్డి, నాయకులు సిద్ది రాజ్ కుమార్, పిట్టల తిరుపతి, దొడ్ల వెంకటరెడ్డి, పల్లె శంకర్, మహమ్మద్ షరీఫ్, అప్పాల కుమార్ తదితరులున్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**ప్రజాపక్షం/ రామగిరి :** రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన ఇజ్జగిరి ప్రతాప్ ఇటీవల జీడికే 11A ఇంక్లైన్ లో ఎల్ హెచ్ డి ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తూ ప్రమాదవశాత్తు గనిలో మృతిచెందగా ఆ కుటుంబ సభ్యులను పన్నూరు తాజా మాజీ సర్పంచ్ అల్లం పద్మ తిరుపతి ఆదివారం పెద్దకర్మకు హాజరై ఆ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మృతుని చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. మృతుని కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మాజీ ఎంపిటిసి పంజాల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఉప సర్పంచ్ దామెర శ్రీనివాస్, మాజీ కో ఆప్షన్ చిందం సమన్న, చిందం రమేష్, పిట్టల రాజమౌళి, నాగుల శ్రీనివాస్,తదితరులున్నారు.

## బిసి సంఘ నాయకులను విమర్శిస్తే ఊరుకోం



**ప్రజాపక్షం/చిగురుమామిడి :** బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గీకురు రవీందర్‌పై మండల బిజెపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేసారంటూ చిగురుమామిడి మండల బిసి సంక్షేమ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. బిసి సంక్షేమ సంఘం ఏ రాజకీయ పార్టీకి తొత్తుగానో, వ్యతిరేకంగానో పనిచేయదనే విషయాన్ని గమనించాలన్నారు. ఇటీవల బిసి సంక్షేమ సంఘం నాయకులు బిజెపి ప్రభుత్వానికో, మోడీపై వ్యతిరేకంగా మాట్లాడలేదన్నారు. బిజెపి పార్టీ అయోధ్య మీద పెట్టిన శ్రద్ద దేశంలో అత్యధిక జనాభా ఉన్న దళిత బహుజన సమాజ అభివృద్ధి, శ్రేయస్సు మీద పెడితే మనుగడ సాధిస్తుందని తెలిపామన్నారు. బిసి కుల గణన చేపట్టాలని డిమాండ్ చేశామన్నారు. రెండు సార్లు సర్పంచుగా, జడ్పిటిసిగా ప్రజా మన్ననలు పొందిన బలహీన వర్గాల నాయకుని ఉనికిని విమర్శించేవారు కనీస వార్డు సభ్యులకు గోరగానివారన్నారు. కాంగ్రెస్‌లో ప్రాధాన్యత లేకుంటేనే జడ్పి ఫ్లోర్ లీడర్ పదవి ఇచ్చారా? అని ప్రశ్నించారు. వ్యక్తిగత విమర్శలు చేస్తే ఖబడ్దార్ అని హెచ్చరించారు. మండల అధ్యక్షుడు శ్రీరామోజు రాజ్‌కుమార్, రాష్ట్ర యువత కార్యదర్శి గందె రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, జిల్లా నాయకులు తాళ్లపెల్లి తిరుపతిలు పాల్గొన్నారు.

## పొన్నంను విమర్శించే నైతిక హక్కు కౌశిక్‌రెడ్డికి లేదు



**ప్రజాపక్షం/వీణవంక :** రాష్ట్ర బిసి, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను విమర్శించే నైతిక హక్కు కౌశిక్‌రెడ్డికి లేదని వీణవంక మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సాహెబ్ హుస్సేన్ అన్నారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బూడిద తరలిస్తున్న వాహనాన్ని పట్టుకుని ఏదో సాధించినట్లు మంత్రి పొన్నంపై తప్పుడు వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. అసలు బూడిద ఎన్ని టన్నులు లారీలో వెళ్తుందో ఆయనకు కనీస అవగాహన లేదన్నారు. 32 టన్నుల సరిపోని లారీలో 70 టన్నులు ఎలా పోతుందని ప్రశ్నించారు. కౌశిక్‌రెడ్డికి మంద బుద్ధి గలవాడని, ముద్దపప్పులా మాట్లాడుతున్నాడన్నారు. ఎమ్మెల్యేగా బ్లాక్‌మెయిల్ చేసి గెలిచాడన్నారు. ఆయన మానేరువాగులో వేల కోట్ల ఇసుక దందా చేసాడని ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణాలో మామూళ్లు వసూలు చేసి అప్పటి సర్పంచులు, ఎంపిటిసిలు, ఎంపిపిలు, జడ్పిటిసిలకు వాటాలిచ్చింది నిజం కాదా? అధిక లోడ్లతో రోడ్లు నాశనమైంది నిజం కాదా? అని ప్రశ్నించారు. ఉద్యమ కెరటం పొన్నం ప్రభాకర్‌పై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

## ఎక్స్ ఆర్మీ అసోసియేషన్ సమావేశం

**ప్రజాపక్షం/ కాగజ్ నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని శిశుమందిర్ హైస్కూల్ లో ఆదివారం ఎక్స్ ఆర్మీ సర్వీస్‌మెన్ అసోసియేషన్ సమావేశం అసోసియేషన్ అధ్యక్షులు శివ కుమార్ నాయర్ ఆధ్వర్యంలో నిర్వహించి పలు అంశాలపై చర్చచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రిటైర్డ్ అయిన ముగ్గురు జవాన్లను అసోసియేషన్ లో సభ్యత్వం తీసుకోవడం జరిగిందని అన్నారు. అలాగే సిర్పూర్ ఎంఎల్‌ఎ పాల్వాయి హరీష్ బాబు తమ అసోసియేషన్ కు జులై మాసంలో స్థలం కెటాయిస్తామని హామీ ఇచ్చారని, స్వాతంత్ర్య దినోత్సవం నాడు తమ స్థలంలోనే జాతీయ జెండాను ఎగురవేస్తామని అన్నారు. అలాగే త్వరలో కొమురం భీం జిల్లాలో ఎన్‌సిసి కోచింగ్ సెంటర్ కూడా ప్రారంభం అవుతుందని అన్నారు. కలెక్టరేట్ లో ఎక్స్ ఆర్మీమెన్ లకు ప్రత్యేక ఆఫీస్ ను కెటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్ ఆర్మీ సర్వీస్ మెన్ సభ్యులు పాల్గొన్నారు.

